విశాలాంధ్ర

రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్న వాహనాలపై మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటోలు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయక్ కల్లం సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు నాగ శేషు రాజేష్ ట్రెజరర్ రామ్ నాథ్ కార్యవర్గ సభ్యులు దేగ సురేష్ లు ఉన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఆధునాతన సాంకేతికతతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని రైతులు ఆధునాతన సాంకేతికతను వాడి అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ డి.అన్నపూర్ణ తెలిపారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వనరుల కేంద్రం మరియు ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన స్థలాలను పరిశీలించారు. తెల్లబాడులో మిర్చి పంటలో పూస హైడ్రోజల్ మరియు వ్యామ్ కల్చర్ వాడిన పొలాన్ని, ఆరవల్లిపాడులో పత్తి పంటలో వాడిన లింగాకర్షక బుట్టలను, చందవరంలో వరి పైరులో అజోస్పిరుల్లం యొక్క పని తనాన్ని పరిశీలించారు. పోలేపల్లిలో మిరపలో పసుపు, నీలం మరియు తెలుపు జిగురు అట్టలను పెట్టడం వలన రసం పీల్చే పురుగులను నిర్మూలించ వచ్చని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ ఎస్.లక్ష్మీనారాయణ, సహాయకులు ధనరాజ్, సురేంద్ర గౌడ్, విన్నిబాబు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చింతలచెరువు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ట్రాఫిక్ సమస్యను తీర్చేలా జాతీయ రహదారి 565 పట్టణ బైపాస్ ను పూర్తిచేసేలా ఆదేశాలు ఇచ్చినందుకు ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది పనులు వేగవంతం చేశారని తెలిపారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ కావడంతో ప్రజలు పట్టణంలోని పనుల నిమిత్తం రావడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు. హైవే రోడ్డును త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించడం శుభ పరిణామమని అన్నారు. భూమిని కోల్పోయిన రైతులకు వారి ఖాతాలో డబ్బు జమ చేసి పనులను ప్రారంభించ నున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. వెలిగండ్ల మండలం జడ్పిటిసి గుంటక తిరుపత రెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, ములే గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

24న ప్రత్యేక స్పందన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక రైల్వే కమ్యూనిటీ హాలలో ఈ నెల 24న ప్రత్యేక స్పందన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యం.సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సమస్యలతో వచ్చి పరిష్కారం పొందాలని తహసీల్దార్ తెలిపారు.

మోదడుగును పరామర్శించిన పారిశ్రామిక వేత కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : కందుకూరు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు చేతికి శస్త్రచికిత్స జరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న పారిశ్రామిక వేత్త, కనిగిరి టిడిపి నాయకులు కోటపాటి జనార్దన్‌రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీతో కలసి స్వగృహ ంలో విశ్రాంతి తీసుకుంటున్న మోదడుగు వెంకటేశ్వర్లును పరామర్శించి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మోధడుగు శ్రీనివాస్, కొత్తూరు సుధాకర్, కోట కిషోర్, పొడపాటి సాంబయ్య, నాదేళ్ల శ్రీనివాసరావు, మర్రిపూడి మహేంద్ర, నాగినేని శివరావు, కస్తూరి, నవ్వులూరి మాధవ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎంపీపీ గంగసాని, పువ్వాడి



విశాలాంధ్ర-పామూరు : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎంపీపీ గంగసానిలక్ష్మి హుస్సేన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువారి వెంకట సుజాత రాంబాబులు అన్నారు. బుధవారం మండలంలోని పడమర కట్టికింద పల్లి సచివాలయ పరిధిలోని వీరభద్రపురం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలం దరికీ ఉందిన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా బోర్డు ఏర్పాటు చేశారు. ఇండ్లపై వైసీపీ జెండాలను ఎగురవేశారు. కార్యక్ర మంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ జమీల బేగం, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు 100 యూనిట్ల పెరటి కోళ్ల పంపిణీ



విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మహిళా సమైక్య భవనంలో బుధవారం మహిళా సంఘాలకు 100 యూనిట్ల పెరటి కోళ్లను, స్థానిక జెడ్పీటీసీ సారే వేంకట నాయుడు, ఎంపిటిసి కామూరి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. కోళ్లతో పాటు 50కేజీల దాణాను, మెడికల్ కిట్, బ్యాగ్‌ను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ ఏపిఎం పాండురంగ ప్రసాద్, సీసీలు దేవదానం, స్వప్న, అకౌంటెంట్ సౌమ్య, మహిళా విఓఏ సుజాత, షేహనాజ్, ఖాదర్ బి గ్రూప్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ఫ్యాన్ 175 కిలోమీటర్ల స్పీడ్ తో తిరగాలి

- చంద్రబాబు మళ్ళీ వస్తే సంక్షేమ పథకాలు ఉండవు
- అన్ని రాష్ట్రాల ప్రజలు ఏపీ వైపు చూస్తున్నారు
- జగనన్నతోనే సామాజిక న్యాయం
- సామాజిక సాధికార బస్సు యాత్రలో పలువురు వైసీపీ నేతలు

పాల్గొన్న విజయసాయి రెడ్డి తదితరులు

పాల్గొన్న ప్రజలు

మాట్లాడుతున్న బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : 2019 ఎన్నికలలో ఫ్యాన్ స్పీడు 151 కిలోమీటర్ల వేగంతో తిరిగిందని, 224 ఎన్నికలలో ఆ స్పీడు 175 కిలోమీటర్లకు పెరిగిందని పలువురు వైసీపీ నేతలు పేర్కొన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం ఒంగోలులో నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు, ఐదు జిల్లాల వైసిపి కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి, బాలినేని శ్రీనివాసులు రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ బస్సు యాత్ర ఒంగోలులోని కర్నూల్ రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటం తో పాటు పలువురు నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి నేరుగా నాగార్జున మాట్లాడుతూ పేదల పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య కావాలన్నా, వృద్ధులకు ఇంటి వద్దకే పింఛన్ రావాలన్నా, ఆటోవాలాలకు రూ.10 వేలు నగదు రావాలన్నా, వికలాంగులకు రూ. 3వేలు పింఛన్ రావాలన్నా జగనన్న మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి వస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలన్నీ రావన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో 78% ఉద్యోగాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లవే అన్నారు. గత నాలుగున్నర సంవత్సరం కాలంగా రాష్ట్రంలో సామాజిక విప్లవం వెల్లి విరుస్తుందాన్నారు.మరో మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ ఒంగోలు నియోజక వర్గం ప్రజల లక్ష్యం ఒకటేనన్నారు. వాసన్న ని మళ్లీ గెలిపించడమే ఒంగోలు ప్రజల లక్ష్యం అన్నారు. అది చూసి టిడిపి వర్గాలలో గుండె గుబేల్ అవ్వాలన్నారు. సంక్షేమం అంటేనే జగనన్న అన్నారు. మంత్రివర్గం నుచూస్తే జగనన్న సామాజిక న్యాయం అంటే ఏమిటో తెలుస్తుంది అన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఒక దళిత కుటుంబానికి చెందిన తనను మంత్రి చేసిన ఘనత జగన్ దే అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు జగనన్న సంక్షేమ పథకాల వైపు చూస్తున్నాయన్నారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలలో జగనన్న పథకాలను ప్రవేశ పెడుతున్నారు అన్నారు. సంక్షేమం అంటేనే జగనన్న అని పేర్కొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగనన్న పిలుపుమేరకు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలనుగెలిపించి చూపించాలన్నారు. తన 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో జగన్ వంటి ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే సంక్షోభం అన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన చేసిన కాలంలో కానీ, ప్రతిపక్ష నేతక రాష్ట్రమంతా తిరిగిన సమయంలో కానీ వర్షాలు కురిసిన దాఖలాలు లేవన్నారు. రాజమండ్రి జైల్లో విడిచి హైదరాబాద్ వెళ్లిన వెంటనే రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఒక వ్యవసాయ కూలీని ఎంపీగా చేసి ఢిల్లీలోని పార్లమెంటులో కూర్చో పెట్టిన ఘనత జగన్ దే అని అన్నారు. చంద్రబాబు నాయుడు మోసగాడు అన్నారు. ఒక సంక్షేమ పథకాన్ని ఆయన ప్రవేశపెట్టిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయుడు పేరు చెప్తే ఒక సంక్షేమ పథకం గుర్తు రాదన్నారు. జగన్ పేరు చెబితే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు గుర్తుకొస్తాయి అన్నారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల ప్రజలు ఆంధ్రప్రదేశ్లో కలిసేందుకు ఇష్టపడుతున్నారన్నారు. ఏపీలో పేద ప్రజలకు ఉచితంగా విద్య ఉచితంగా అమ్మఒడి ఉచితంగా విదేశీ విద్య తో పాటుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని ఈ కార్యక్రమాలు ఇతర రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తున్నాయి అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అందరూ సమానంగా ఉండాలని లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం బస్సు యాత్రను చేపట్టిందన్నారు. టిడిపి హయాంలో తెచ్చిన అప్పులు ఎంతో చెప్పాలని అన్నారు. తెచ్చినప్పుడు ఏ కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు చెప్పాలన్నారు. జగన్ తెచ్చిన అప్పులు సంక్షేమ పథకాలకు, పేదల కోసం ఖర్చు చేశారు అన్నారు. జగన్ ఇచ్చిన హామీలలో 95% నెరవేర్చారన్నారు.

ఒంగోలు నగరంలో టిడిపి రోడ్డు పైన రోడ్డు వేసింది తప్ప ఎక్కడగా కొత్త రోడ్లు వేసిన దాఖలాలు లేవు అన్నారు. జగన్ ఒంగోలు దగ్గర ప్రజల కోసం రూ 350 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. కొత్తపట్నంలో హార్బర్ కోసం 350 కోట్లు నిధులు వచ్చాయన్నారు. రూ. 90 కోట్ల నిధులతో పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇవి కాకుండా రూ 200 కోట్ల నిధులతో ఒంగోలులో సైడ్ కాల్వ లను, డ్రైన్ లను అభివృద్ధి చేశామన్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఒంగోలు నగరంలోని 25 వేల మందికి ఇంటి పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటి పట్టాలి ఇస్తేనే మళ్లీ ఎన్నికలలో పోటీ చేస్తానని అన్నారు. సామాజిక సాధికార యాత్రకు విజయవంతం చేసినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆఫీస్ ఖాన్, కుందురు నాగార్జున రెడ్డి,టీజేఆర్ సుధాకర్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు, వైసిపి యువ నేత బాలినేని ప్రణీత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దర్శి : ఒకటవ వార్డులో 23 లక్షల వేముతో వ్యయంతో సాధారణ నిధులతో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మద్ది శెట్టి వేణుగోపాల్ ప్రారంభించారు. వెన్న పూస శేషిరెడ్డి ఇంటి వద్ద నుండి యజ్ఞం వెంకటేశ్వర్‌రెడ్డి ఇంటి వరకు ఈ రోడ్డు నిర్మించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ వారు దుశ్శాలువా మెమొంటోతో సత్కరించారు.

వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేసిన మద్దిశెట్టి :

స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద శాసన సభ్యులకు వేణుగోపాల్ ట్రై సైకిల్‌ని పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఉన్న వికలాంగుల అందరికీ ట్రై సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ షకీలా అమీన్ భాష, కుమ్మిత అంజిరెడ్డి పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

27,28న విజయవాడలో మహా ధర్నాను జయప్రదం చేయండి

రైతు సమస్యలపై నవంబర్ ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు

విశాలాంధ్ర-మార్కాపురం : రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ నెల 27, 28వ తేదీలలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర రాజధానిలో జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో ఏపీ రైతు సంఘం మరియు ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా మరియు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చుండూరు రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల సమస్యలు తీవ్రతరం అయ్యాయని, రైతులు అప్పుల ఊబిలోకి నెట్టబడ్డారని, వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని వ్యక్తం చేశారు. వ్యవసాయ ఆధారిత పంటలు మొత్తాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేలాగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, పంటలన్నింటికీ సమగ్ర ఉత్పత్తి వ్యయాన్ని కనీస మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు, రైతుల పాలిట ఉరితాడుగా మారిన ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించుకో వాలని, కౌలు రైతులతో సహా రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించి, రైతుల పంట రుణాల బకాయిలను ఒక పర్యా యం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో ఉన్నట్లు రైతు రుణ ఉపశమన చట్టమును పార్లమెంట్లో ఆమోదించి, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, కార్పొరేట్ అనుకూల ప్రధానమంత్రి పంటల భీమా పథకాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ 26,000 వెంటనే అమలు చేసి, వారంద రినీ క్రమబద్ధీకరించాలని అలాగే ఉపాధి హామీ పథకం పని దినాలు 200 రోజులకు పెంచి, రోజు కూలి 600 అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత విద్య, ఆరోగ్యం, నీరు, వసతి గృహం, పారిశుద్ధం ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చాలని తదితర డిమాండ్లతో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని రంగా రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ సిపిఐ కార్య దర్శి అందే నాసరయ్య, సిఐటియు జిల్లా నాయకులు డీకే రఫీ, సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబేను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మ బాలనాగయ్య, దగ్గుపాటి సోమ య్య, సిపిఐ నాయకులు గుండాల కాశయ్య, రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతి రెడ్డి, శంకర్, కెవిపిఎస్ నాయకులు జె నాగరాజు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులకు సబ్సిడీ ధరపై ప్రభుత్వం శనగ విత్తనాలను అందించడం జరుగుతుందని ఎంపీపీ రామణ మహాలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని గోకులం గ్రామంలో సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ వ్యవసాయ అధికారి రంగా కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు శనగ విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. వర్షాలు పడుతున్నందున చెనగలకు మంచి కాలం కలిసి వచ్చిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు వ్యవసాయ సంచాలకులు ఏడిఏ ఈవి రమణ మాట్లాడుతూ రైతులకు కింటా 8100 గాను సబ్సిడీ 3240 ఫోను మిగిలిన 4860 రూపాయలు చెల్లించి శనగ విత్తనాలు పొందు వచ్చని మండలానికి 904 క్వింటాలు ఇవ్వడం జరిగిందని విత్తన శుద్ధి చేయడం వల్ల పంటకు వేరు కుళ్ళు వెండి తెగుళ్ల రాకుండా నివారించ వచ్చని తెలిపారు. ఆర్ ఏ ఎక్స్ ఐ ఎల్1.5 గ్రామ్స్ లేదా ఒక కేజీ విత్తనాలు లేదా ఈ విఇ ఆర్ ఎల్ వన్ ఎంఎల్ లేదా ఒక కేజీ ప్రకారం ఏదో ఒకటి వినియోగించి విత్తన శుద్ధిచేసుకో వచ్చని రైతులకు తెలిపారు. మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి నాగూర్ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, ఎలికా నారాయణ, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవితానికి బీమా ఎల్ఐసి

చలపతిరావు దంపతులను సన్మానిస్తున్న ఎల్ఐసి అధికారులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఒక్కరి జీవితానికి ఎల్ఐసి ధీమాగా నిలుస్తుందని, అలాంటి ఎల్ఐసికే ఆణిముత్యం లాంటి ఏజెంటు కంకణాల చలపతిరావు అని భారతీయ జీవిత బీమా సంస్థ నెల్లూరు డివిజన్ సేల్స్ మేనేజర్ జి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఎల్ఐసి ఏజెంట్ మిత్రుడు కంకణాల చలపతిరావు, అజిత కుమారి దంపతులకు సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసికే ఆణి ముత్యం లాంటి ఏజెంట్ కంకణాల చలపతిరావు అని అన్నారు. ఎండిఆర్టి 2024 అర్హత పొంది ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధిక పాలసీలు చేయించడం అభినందనీయమన్నారు. ఎల్ఐసి పాలసీల వలన కలిగే అనేక ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. కంకణాల చలపతిరావు అజిత కుమారిలకు పూలమాల అందించి దుశాల్వతో సన్మానించారు. దర్శి ఎల్ఐసి శాఖ అధికారి మహ దేవయ్య, ఎల్ ఐసి విస్తరణ అధికారి టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వారి కోర్టు : ఒంగోలు

E.P.No. 19/2018 in 226/2015

మార్నెని శ్రీనివాసరావు ... డి.హెచ్.ఆర్

మరియు

చెరుకూరి శేషయ్య ... జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి.ని డిక్రీ హోల్డరు దావా బాకీని రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేయగా, పై కోర్టువారు జె.డి.ఆర్.కు చెందిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తేది 27-12-2023 ఉదయం గం. 10.30 ని నుండి వేలం జరుపబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ మద్దిపాడు మండలం, మరియు గ్రామ పంచాయతీ సర్వే నెంబరు 87 విస్తీర్ణము 240.4/9 చ॥గజములు (యి.0.11 సెంట్లు ఖాళీ ప్రదేశంలోని) హద్దులు

తూర్పు : ఊమని ప్రకాశరావు గారి ఆస్తి- ఈ దిశ 29 అ॥ 8 అంగుళములు, దక్షిణం: నాగం బాలకోటేశ్వరరావు గారి ఆస్తి ఈ దిశ 73 అ॥, పడమర : పంచాయతీ బజారు - ఈ దిశ 29 అ॥ 7 1/2 అంగుళములు, ఉత్తరం : 6 అడుగుల జాయింటు బజారు - ఈ దిశ 73 అ॥. పై హద్దులలోని 2164 చ॥ అడుగులు లేక 30 గదుల 4 చ॥ అడుగులు లేక 240. 4/9 చ॥ గజముల ఖాళీ స్థలము.

వేలం తేది : 27-12-2023

ఫరదర్ హియరింగ్ తేది : 4-1-2024

అమీనా డి.హెచ్.ఆర్ విలువ : రూ.600000/-

అమీనా విలువ రూ.11,55,000/-

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

యం.గంగాధరరావు, B.A., B.L.,
కె.శివప్రసాదరావు, B.Sc., B.L.,
డి.హెచ్.ఆర్ తరఫు అడ్వకేట్, ఒంగోలు
ఒంగోలు, తేది : 22-11-2023

ఆటపాటలతో విద్యను బోధించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మానసిక అంగ వైకల్యం గల విద్యార్థిని విద్యార్థులకు ఆట పాట లతో విద్యను బోధించాలని రాష్ట్ర అధికారి మల్లి కార్జునరావు అన్నారు. ముండ్లమూరులోని ఎస్సీ కాలనీలో గల దివ్యాంగుల పాఠశాల (భవిత సెంటర్)ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగ వైకల్యం గల విద్యార్థులకు ఆట పాటలతో పాటు బొమ్మలతోపాటు నవ్విస్తూ విద్యను బోధించాల న్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. రికార్డులు పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఎస్ కోటే శ్వరరావు, ఎం నాగమణి, పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ రోడ్డును పరిశీలించిన చైర్మన్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంబించనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం మోడల్ స్కూల్ నుండి జగనన్న కాలనీ వరకు ఉన్న రహదారిని పరిశీలించారు. శాసనసభ్యులు బుర్రమధుసూదన్ యాదవ్ సహకారంతో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రహదారిని వీలైనంత త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి పూర్తైయితే మోడల్ స్కూల్ విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. వైసిపి నాయకులు దాసరి మురళి, పెద్దన్న పాల్గొన్నారు.

కుంభాభిషేకానికి ముస్తాబవుతున్న కన్యకా పరమేశ్వరి దేవస్థానం

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 25,26,27 తేదీలలో స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద జరగనున్న కుంభాభిషేకానికి జీవిస్తాను ముస్తాబవుతున్నది. రంగుల హరివిల్లుతో విద్యుత్ కాంతులతో అలంకరణ చూపరులకు ఆనందదాయకముగా ఉన్నది.

చంద్రబాబుకి బెయిల్ పై రంగ సాయి, తిరుపతిరెడ్డి హర్షం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వ రంగసాయి యాదవ్ తెలియ జేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహ న్రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్ర బాబుపై నిరాధారమైన ఆరోపణలతో స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగిందని గగ్గోలు పెట్టిన 'న్యాయం గెలిచింది- ప్రజలకు నిజం తెలిసిందని' రంగ సాయి అన్నారు. చంద్ర బాబునాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని 2024 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని మువ్వ రంగ సాయి యాదవ్ అన్నారు. 2024 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు.

క్యాన్సర్‌కు అపోలో అత్యాధునిక సైబర్నైఫ్ రోబోటిక్ రేడియో సర్జరీ

విశాలాంధ్ర-ఒంగోలు : అపోలో క్యాన్సర్ సెంటర్, చెన్నై దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్నైఫ్ రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్ని పరిచయం చేసింది. ఇందులో భాగంగా క్యాన్సర్, క్యాన్సర్ కాని కణితులకు ఖచ్చితమైన చికిత్సా విధానాన్ని అందిస్తోంది. సైబర్నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ, టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుంది. దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం ద్వారా ఇది కొత్త మైలురాయిని చేరుకుంది. డాక్టర్ మహదేవ్ పోతరాజు మాట్లాడుతూ చికిత్స వ్యవధి సాధారణంగా 30 నుండి 90 నిమిషాల వరకు ఉంటుంది. ఈ సమయంలో 100 నుండి 200 రేడియేషన్ కిరణాలు వివిధ కోణాల నుండి నిర్వహించబడతాయి. ప్రతి పుంజం సుమారు 10 నుండి 15 సెకన్ల వరకు ఉంటుంది. చికిత్స సెషన్లు నాన్- ఇన్వాసివ్ ఔట్ పేషెంట్ విధానాలు, అనస్థీషియా లేదా కోతలు అవసరం లేదు. డాక్టర్ రత్నాదేవి మాట్లాడుతూ ఊపిరితిత్తులు, కాలేయం లేదా ప్రోస్టేట్లోని కణితులను అత్యధిక స్థాయి ఖచ్చితత్వంతో చికిత్స చేయడంలో ఇది ప్రత్యేకంగా ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన విధానాన్ని విప్లవాత్మకంగా ప్రారంభించి దక్షిణాసియాలో మొదటి సంస్థగా నిలిచిందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలో బుధవారం ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎడమకల్లు పంచాయతీలో జరిగిన అభివృద్ధిని పంచాయతీలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను సూచిస్తూ పట్టికను ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. తరువాత ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి 2024 ఎన్నికలలో మరో మారు సీఎం జగన్ కే ఓటు వేసి గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలకు మోసపోవద్దు

- సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం
- బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న జగన్
- సామాజిక అసమానతలు పారద్రోలేందుకు బస్సు యాత్ర
- రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర-ఒంగోలు : చంద్రబాబు ఇస్తున్న ఎన్నికల హామీలను చూసి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగా నాగార్జున పేర్కొన్నారు ఒంగోలు నగరంలో వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోవాసిస్ హెటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక అసమానతలను ఆగద్రోలేందుకు బస్సు యాత్రను నిర్వహిసున్నామన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు సంక్షేమంలో ప్రాధాన్యత పెరిగిందన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత జగన్ ఇచ్చారన్నారు. బీసీ కులాలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి చైర్మన్లను డైరెక్టర్లను ఏర్పాటు చేశారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల్లో 80 శాతం మందికి ప్రభుత్వ పథకాలు నేరుగా వారి ఖాతాలో జమ అయ్యాయి అన్నారు. గతంలో ఇటువంటి పారదర్శకతతో కూడిన పాలనను ఏ ముఖ్యమంత్రి అందించలేదన్నారు. 12 శాతంగా ఉన్న పేదరికం నేడు 6 శాతానికి తగ్గింది అన్నారు. అమ్మ ఒడి, ఆరోగ్య శ్రీ, చేయూత, రూ 3000 పింఛన్, డ్వాక్రా రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాల ద్వారా జగన్ పేదలకు మరింత చేరువయ్యారన్నారు. ఈ పథకాలు మరింత మెరుగ్గా ప్రతి ఒక్కరికి చేరాలంటే మరోసారి జగన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బడుగు బలహీన వర్గాలు సాధికారత సాధించారన్నారు. ఆయా వర్గాలను రాజకీయాల్లో కూడా తగు విధంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాష్ట్రస్థాయిలో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పారదర్శకతతో కూడిన పాలన, జవాబుదారి తనంతో కూడిన పాలన జగన్‌తోనే సాధ్యమన్నారు. దేశవ్యాప్తంగా జగన్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు పలు రాష్ట్రాలు పువిల్లురుతున్నాయన్నారు. దేశంలోనే జగన్ పాలన ఆదర్శ పాలనగా నిలిచింది అన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలలోని 66 శాతం మంది ప్రజలు జగన్ పథకాల ద్వారా లబ్ధిత్ పొందుతూ మెరుగైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. నవరత్నాలతో పాటు, మేనిఫెస్టోలో కూడా లేని పలు పథకాలను పేదల కోసం జగన్ ప్రవేశపెట్టి సఫలీకృతులయ్యారన్నారు. 8 పర్యాయాలు పార్లమెంటుకు వెళ్లిన మాగుంట కుటుంబం ఇటువంటి ముఖ్యమంత్రిని ఎప్పుడు చూడలేదు అన్నారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలోని ప్రజలు 50 శాతానికి పైగా లబ్ధిపోయిందా అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఉన్నస్తా స్థాయిలో నిలపటమే జగన్ లక్ష్యం అని పేర్కొన్నారు. ఒంగోలు ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు జగన్ రూ.350 నిధులు మంజూరు చేశారన్నారు. త్వరలో ఆయా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఒంగోలులో 25 వేల మందికి నివేశిత స్థలాల పట్టాలు ఇచ్చామని త్వరలో వారందరికీ స్థలాలు చూపుతామని, లబ్ధిదారులకు నివేశిత స్థలాలు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తానని బాలినేని పేర్కొన్నారు. అలాగే షిప్పింగ్ యార్డ్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల అభ్యున్నతే జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కుందురు నాగార్జున రెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎస్సీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పనితీరుపై ఎంఈఓ -2 సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని పెద్దనల్లకాల్వ జడ్పీ ఉన్నత పాఠశాల,లింగాపురం ప్రాథమికోన్నత పాఠ శాల, నరవక్రిందిపల్లి, ఎర్రబాలెం (ఏ.ఏ)మరియు గోవిందా పురం ప్రాథమిక పాఠశాలలను బుధవారం మండల విద్యా శాఖాధికారి కె.శర్వాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, హాజరు మరియు చేతివ్రాత, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తరగతి వారీగా సిలబస్, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పరిశీలించారు. ఎంఈఓ-2 శర్వాణి మాట్లాడుతూ, నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపడ్డాయనీ, అమ్మఒడి, విద్యాకానుకలు, జగనన్న గోరుముద్ద తదితర పథకాలు విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాయని అన్నారు. మధ్యాహ్న భోజనాలను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. లింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈఓ-2 శర్వాణిని విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఎస్.మనోహరరెడ్డి, బి.సీహెచ్. రంగస్వామి, డి.కాశయ్య, కె.సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు, సీహెచ్.సురేష్, పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం అమరావతి సీఎం క్యాంప్ ఆఫీసులో కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న దాసర్లపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

పార్టీలకతీతంగా కాంగ్రెస్‌కు ఓటు వేయండి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 30వ తేదీ జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో వివిధ ప్రాంతాలలో స్థిరనివాసాలు ఏర్పరచుకున్న ప్రకాశం జిల్లా వాసులు వారి బంధువులు అనూహ్యంగా ఉన్నారని పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్క భవన నిర్మాణ రంగంలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొండేపి నియోజకవర్గంలో కొండేపి, సింగరాయకొండ మండలలో భవన నిర్మాణ కార్మికులు తెలంగాణలో స్థిరపడిన వాళ్లు అనూహ్యంగా ఉన్నారని, కనిగిరి వాసులు వ్యాపారంగంలో తెలంగాణలో అనూహ్యంగా ఉన్నారని అదే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఐటి ఉద్యోగులు ఇక్కడ ఉండే ప్రకాశం జిల్లా వాసులు మీ బంధువులకు ఫోన్ సమాచారం ఇచ్చి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పార్టీలకతీతంగా మద్దతు పలకాలని తెలంగాణలో కాంగ్రెస్ రావడం వల్ల ఇరు తెలుగు రాష్ట్రాల బంధాలు బలపడతాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇతర ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే తెలంగాణలో నలు దిక్కుల ప్రచారం చేస్తున్నారని. తాను కూడా ఈ నాలుగు రోజులు తెలంగాణలో పర్యటిస్తానని ఈ సందర్భంగా తెలియ జేశారు. పరోక్షంగా తనకు వివిధ రంగాల నుండి వివిధ పార్టీల నుండి కుల సంఘాల నుండి తెలంగాణలో ఉండే మా శ్రేణులు అందరికీ కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని నాకు చెప్పారని ఇది విన్న తర్వాత చాలా సంతోషపడ్డామని శ్రీపతి తెలియ జేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధాని కాబోతున్నారని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వబోతున్నారని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి బీసీ సంక్షేమ సంఘం సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : కందుకూరులో ఈ నెల 27న జరిగే రాష్ట్రస్థాయి బీసీ సదస్సు విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక విజయ ఆసుపత్రి ఆవరణలో బీసీ సదస్సు పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. బీసీలకు సామాజికపరంగా అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. కులగణన బాధ్యత కేంద్రం పరిధిలో ఉన్నప్పటికీ బీసీ గణనపై తప్పుడు నివేదికల పంపారని కేంద్రం తీరుపై సంఘ నాయకులు ధ్వజ మెత్తారు. కనిగిరి నియోజకవర్గం నుంచి బీసీ సామాజిక వర్గ ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు దేపూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంటులో ఆమోదించిన మహిళా బిల్లుల్లో ఓబీసీ మహిళా కోట తేల్చాలని డిమాండ్ చేశారు. బీటీఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పేర్కొన్న విధంగా కుల గణన వెంటనే పూర్తి చేసి కుల దామాషా ప్రకారం బీసీ సామాజిక వర్గ ప్రజల్లో అన్ని కులాలకు రాజకీయ ప్రాధాన్యతం కల్పించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు పట్నం నర్సింహులు గౌరవా ధ్యక్షులు పల్లా మాలకొండయ్య, కేతనబోయిన పెద్దన్న, సీనియర్ బీసీ నాయకులు శివకాశయ్య, ఎస్.కె బారా ఇమామ్, చీమల దిన్నె వెంగయ్య,బొప్పరాజు సుబ్బారావు, ఉపాధ్యక్షులు ద్రోణాదుల కొర్రపాటి ఓబులేసు, చెరుకూరి తిరుపాలు, కల్లగుంట గురు ప్రసాద్, సారథి, పాల్గొన్నారు పాల్గొన్నారు.

శుద్ధ జలం పేరుతో నిలువు దోపిడీ...!

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం
- ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో త్రాగునీటి సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో దీనిని ఆసరాగా తీసుకుని కొందరు శుద్ధ జలం పేరుతో వాడవాడలా అనధికార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి దందాకు తెరలేపారు. ప్రజల అవసరాలను సొమ్ము చేసుకునే పనిలో శుద్ధ జలం పేరుతో వాటర్ ప్లాంట్లను తెరిచి నీటిని అక్రమంగా తోడేసి నాణ్యత ప్రమాణాలను తుంగలో తొక్కి భారీ నీటి దోపిడీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నారు. మండలంలో దాదాపు 80 శాతం మంది ప్రజలు శుద్ధి జలం పైనే ఆధారపడి తాగునీటి అవసరాలను తీర్చుకుంటే, శుద్ధి జలం అంటూ తెల్లవారుజామున కోడి కూయక ముందే నీటి ఆటోలకు మైకులు పెట్టుకుని ఇంటింటికి తిరుగుతూ మినరల్ వాటర్ అంటూ స్వచ్ఛతకు తూట్లు పొడిచి, నాణ్యత ప్రమాణాలు లేని నీటిని ప్రజలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. నిబంధ నలు పాటించని వాటర్ ప్లాంట్లపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడింది. ఒక్కొక్కరికి పరిశుభ్రంగా ఉండే త్రాగు నీటిని 20 లీటర్లు కేవలం రెండు రూపాయలకే అందించడం గతంలో సృజల స్రవంతి పథకం పేరిట ఉండేది. అయితే ఈ పథకం సరిగా అమలు చేయకపోవడంతో దీనిని ఆసరాగా తీసుకుని మండలం లో శుద్ధ జలం పేరుతో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లను నెలకొల్పి నిబంధనలను తుంగలో తొక్కి శుద్ధ జలం అంటూ ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి నీళ్ల దోపిడీ చేస్తున్నారు. మండలంలో చాలా వాటర్ ప్లాంట్ లు ఉండగా వాటికి తక్కువ శాతమే అనుమతులు ఉండటం విశేషం. ఐఎస్ఐ అనుమతులు కూడా కొన్ని వాటర్ ప్లాంట్లకు లేకపోవడం గమనార్హం. ఇదే అనువుగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించకుండా శుభ్రతను పక్కనపెట్టి నీళ్లను భారీ ట్యాంకర్లతో నింపి ఇంటింటికి వచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తూ అపరిశుభ్రమైన నీటిని సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ట్యాంకర్లను నెలలతరబడి శుభ్రం చేయడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. దీని వలన కంటికి కనిపించని బ్యాక్టీరియా వలన నీరు కలుషితం అవుతుందని ఈ నీటిని తాగిన వారికి ఉదర సంబంధిత వ్యాధులతో ఆస్పత్రి పాలవుతున్నారు.

గాలికి వదిలిన నిబంధనలు :

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సుమారురూ 15 నుండి 25 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ముందుగా ప్లాంట్ నిర్మాణం చేపట్టిన స్థలంలో భూగర్భ జలాలు ఉన్న ఉప్పు నీటి శాతాన్ని నిర్ధారించాలి. దానిని బట్టి యంత్రాలు నిర్ణయించాలి. తదుపరి ప్లాంట్ కు సంబంధించి ఒక కెమిస్ట్రీ మైక్రో బయాలజీ ల్యాబ్ కు అందుబాటులో ఉండాలి. ఈ ల్యాబ్లో నీటిలో ఉప్పు శాతాన్ని బట్టి మేమొరాస్ ఫిల్టర్ చేస్తూ పరిశుభ్రమైన నీటిని ఐఎస్ఐ మార్క్ ఉన్న క్యాన్లలో నింపాలి. కానీ ఇదేమి పట్టని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నాణ్యతను పక్కన పెట్టి ఓ పెద్ద డ్రమ్ముకు నింపి ఇంటింటికి సరఫరా చేస్తూ నిబంధనలు గాలికొదిలేశారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆహార తనిఖీ అధికారులు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. కానీ అలాంటివేమీ జరగటం లేదు. కొన్ని గ్రామాల్లో బోర్ల ద్వారా నేరుగా నీటిని ట్యాంకర్లలో మినరల్ వాటర్ అని సరఫరా చేస్తున్నారు.

ఈ నీటిని తాగితే ఆస్పత్రి పాలే :

స్వచ్ఛమైన తాగునీరు తాగితే కొంత మేరా వ్యాధులను దూరం చేస్తుంది. వ్యాధులకు కలుషిత నీరు ఒక విధంగా కారణ మవుతున్నాయని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. మండలంలో నిబంధనలను పక్కన పెట్టి కలుషితమైన నీటిని ఇంటింటికి అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ధన ధ్యేయమే లక్ష్యంగా ప్లాంట్ల యజమానులు ప్రజలను ఆస్పత్రి పాలు చేస్తు న్నారు. ఈ కలుషిత నీరు తాగడం వలన మలేరియా, టైఫా యిడ్, గ్యాస్ట్రిక్, కడుపులో మంట వంటి సమస్యలు కీళ్లు ఎము కల నొప్పులు మొదలగు వ్యాధులతో ఆసుపత్రిపాలయి వేల రూపాయలు ప్రజలు ఖర్చు చేసుకుంటు న్నారు. ఇప్పటికైనా వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షించాల్సిన అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ సమావేశం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు కొరకు జరిగే సన్నాహ సమావేశం ఈనెల 23వ తేదీన త్రిపురాంతకంలోని ఒడియ రాజుల అన్నదాన సత్రంలో నిర్వహించ నున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతుల పరిస్థితులపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. హనుమారెడ్డి హాజరవుతారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా రైతు సంఘం బాధ్యులు, నియోజకవర్గ రైతు సంఘం బాధ్యులు, ఐదు మండలాల ముఖ్య నేతలు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిఎస్ చెన్నయ్య, అధ్యక్షులు బాణాల రామయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సాంబయ్య, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న రాజన్న భోజనశాల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో పేదలకు రాజన్న భోజన శాల కడుపు నింపుతుంది. వైఎస్సార్సీపీ నేత మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి పేదలకు అండగా నిలుస్తూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేరు మీద రాజన్న భోజనశాల ప్రారంభిం చారు. ఈ రాజన్న భోజనశాలలో పేదలకు ఉచితంగానే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రోజుకు 300 నుంచి 500 మంది వరకు పేదలు ఈ భోజనశాలలో కడుపు నింపుకుంటున్నారు. బుధవారం రాజన్న భోజనశాలలో 500 మంది వరకు ఉచితంగా భోజనం చేశారు. కొమరోలులో ప్రతిరోజు పేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేయడంతో పాటు అతి త్వరలో గిద్దలూరులో కూడా రాజన్న భోజనాశాలను ఏర్పాటు చేస్తామని వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి తెలిపారు.

డిసెంబర్ 8 నుండి అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు జేఏసీగా సమ్మె చేస్తున్నారని ఆ సమ్మెలో బేస్తవారిపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు అందరూ పాల్గొంటున్నారని తెలియజేస్తూ ఏఐటీయూసీ నాయకులు ఎస్ కేఎండీ ఇబ్రహీం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సీడీపీఓ నాగమణికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నా రని, కానీ ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకున్న నాథుడు లేడని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో గత్యంతరము లేక సమ్మెలోకి దిగాల్సి వస్తుందని ఆయన అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు చాలా ఉన్నాయని అవి నేటికీ నెరవేరలేదని వాటిలో ముఖ్యంగా తక్షణమే సుప్రీం కోర్టు ప్రకారము అంగన్వాడీలకు గ్రాడ్యుటిని రాష్ట్రంలో అమలు చేయా లని, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా ఇస్తామన్న వేతనాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్నీ తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల పెంచి ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లను నిబంధనల కనుగుణంగా రూపొందించాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీసులో ఉండే చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి బీమా అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచి వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచి గ్యాస్ ను ప్రభుత్వమే సరపరా చేయాలని, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు ఎ. సరళ, కార్యదర్శి అనసూయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీడీపీఓకు సమ్మె నోటీసు ను అందజేస్తున్న ఇబ్రహీం, అంగన్వాడీలు

అన్ని వర్గాలను జగన్ మోసం చేశాడు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాలమేరకు వైస్సార్ సీపీ ప్రభుత్వం, ఈ జగన్మో హన్ రెడ్డి పాలనలో సామాజికపరంగా అన్ని వర్గాలను అన్యాయం చేసి, రాబోయే ఎన్నికలలో సామాజికపరంగా మరొకసారి మోసం చేయడానికి సామాజిక సాధికారిక బస్సు యాత్ర చేపట్టటాన్ని నిమర్శిస్తూ ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నల్ల బెలూన్లు తో ఒంగోలు నియోజకవర్గ టీడీపీ పార్టీ (ఎన్టీఆర్ భవన్) కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, మైనారిటీ, ఎస్.టి ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఈరోజు యాత్ర చేస్తున్నారు అన్ని విమర్శించారు. 75 వేల కోట్ల బీసీ ప్లాన్ నిధులను దారి మరలించిన ఘనత జగన్ రెడ్డిది, స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే,జగన్ రెడ్డి 24 శాతానికి కుదించి రాజ్యాంగ పద్ద పదవులు దూరం చేశారు ఈ జగన్ రెడ్డి అని విమర్శించారు.ఎస్సీ ప్రజలకు వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య, అంబేద్కర్ రాజ్యాంగాన్ని వదిలేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారు. మరొకసారి మోసం చేయడానికి సామాజిక సాధికారక బస్ యాత్ర పేరుతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని తెలియజేసారు. చుండి శ్యాము, ఎద్దు శశికాంత్ భూషణ్,పి హఫుయ్య రాజు, బండారు మదన్, నాలం నరసమ్మ, పాల్గొన్నారు.

వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు

వైసిపి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వారి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసీపీ మండల కన్వీనర్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పూరి మెట్ల గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా వివక్షతకు తావు లేకుండా ప్రజాప్రతి నిధుల జోక్యం లేకుండా ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ ఇచ్చిన మాట కట్టుబడి 100 శాతం హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, నల్లబోతు వాలేశ్వరరావు, అనవయ్య, పాలపోగు డగ్లస్, పాల్గొన్నారు.

ఎదురాళ్లపాడు పాఠశాలను సందర్శించిన ఎంఈఓ 2-నరసింహారావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని ఎదుర్లాలపాడు గ్రామంలో గల ది పెప్ పాఠశాలను బుధవారం ఎంఈఓ 2 బరిగా నరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డు లను పరిశీలించారు. ఇప్పటివరకు అయినా సిలబస్ వివరాలను హెచ్ఎంను ఆరా తీశారు. విద్యార్థుల రాసిన వర్క్ బుక్కులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల స్థితిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయుడు వల్లి రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఒంగోలు పట్టణంలోనే నోవాసిస్ హోటల్లో జరిగిన సామాజిక సాధికార యాత్ర సం దర్భంగా ఏర్పాటుచేసిన వివిధ అసోసి యేషన్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐదు జిల్లాల రీజనల్ కోఆర్డినే టర్ విజయ సాయిరెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, తదితర మంత్రులు శాసనసభ్యులు పాల్గొనడం జరిగింది. సమావేశానికి హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి కూడా పాల్గొనడం జరిగింది.

సంక్షేమ ఫలాలు అందరికీ చేరాలంటే జగనే మరలా రావాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ చేరాలంటే జగనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రి కావాలని గ్రామ ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెన్నులను పరిశీలించారు. ప్రజలకు ఇంకేమైనా సమస్యలు ఉన్నట్లయితే తెలపాలని వారు ప్రజలను కోరారు. మండల వైసీపీ అధ్య క్షులు తూము వెంకట సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాలను అధికారంలోకి వచ్చిన మొదటి నుండే నిర్విరామంగా ఐదు సంవత్స రాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కు తుందని ఆయన తెలిపారు. గ్రామ ఎంపీటీసీ కే బాలకోటయ్య, ఈఓఆర్డి కే జి ఎస్ రాజు, ఏపీఎం దేవరాజ్, విశ్రాంత గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.